12346

ANDHRA JYOTI, VIJAYAWADA Regd No. HVJ 37

ఆంధ్రజ్యోతి

★ ★ ★ Telephones · 74212, 74343

ఎడిటర్ : వార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 17 సంచిక 107 | విజయవాడ అక్టోబరు 18, 1976 సోమవారం | 6 పేజీలు 30 పైసలు

ampro గ్లూకోస్

తింటే బాలు శక్తిని పెంచే
ఆంప్రో గ్లూకోస్ బిస్కట్
వింటే బాలు నోరూరించే
ఆంప్రో గ్లూకోస్ బిస్కట్
విదిమిన్లన్నింటికి మారుపేరే
ఆంప్రో గ్లూకోస్ బిస్కట్

AMPRO FOOD PRODUCTS, Hyderabad.

శ్రీ మహావీర్ సేవింగు కార్పొరేషన్
రిజిష్టర్డు ఆఫీసు : సూర్యాపేట (నల్గొండ జిల్లా)
హెడ్ ఆఫీసు : MCH Building
కోఠి, హైదరాబాద్.
బ్రాంచిలు : గోపాలరెడ్డి రోడ్డు - విజయవాడ-2.

45 మాసముల ప్రణాళిక సభ్యులు 15,000 మాత్రమే రు. 15/-లుచెల్లించి సభ్యులుగా చేరండి. మిగతా 19 నెలలు నెల 15 రు. 12/-లు మాత్రమే.

సభ్యులు పరిమితము త్వరగా నేడే మీ పేరు నమోదు చేసి సభ్యులుగా చేరండి. ప్రతి నెలలోను బహుమతులు పొందండి. బ్యాంకు గ్యారంటి గలదు

రాయలసీమ, కోస్తా జిల్లాలలో అనేకచోట్ల తెరపిలేకుండా భారీవర్షాలు

రైలు మార్గానికి గండ్లుపడిన కారణంగా గూడూరు, మద్రాసు మధ్య రైళ్లకు ఆటంకం

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

హైదరాబాద్ అక్టోబరు 17— బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంగా ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా జిల్లాలలోను, రాయలసీమ ప్రాంతాలలోను నిన్న సాయంత్రంనుంచి అనేకచోట్ల ఎడతెరిపిలేకుండా వర్షం పడింది.

వెల్లూరుతిట్టా ప్రాంతాలలో భారీ వర్షాలు ఎడిన పరికంగా అనేక గ్రామాలకు నరదెబ్బ తగిలిందనేకాక మద్రాసు-గూడూరు డివిజనులో రైలు మార్గానికి కూడా గండ్లుపడి రైళ్ళరాకపోకలు నిలిచిపోయినట్లు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వార్తలు తూడిస్తున్నాయి.

ఈశాన్య ఋతుపవన ప్రభావం ఆంధ్రప్రదేశ్ త్రివ్రంగా కనిపిస్తుందని వాతావరణ శాఖ నేడు విడుదలచేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నది.

కోస్తా ఆంధ్ర రాయలసీమ ప్రాంతాలలో విస్తృతంగా వర్షాలు పడ్తాయని, ఈ రెండు ప్రాంతాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలవరకు పడే సూచన ఉన్నాయని ఈ ప్రకటనలో తెలుస్తున్నది. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలలో కూడా అక్కడక్కడ భారీవర్షాలు పడే సూచన ఉన్నాయి.

నేటి ఉదయం 8-30 వరకు గూడూరు 41 సెంటిమీటర్లు, నెల్లూరులో 32 సెంటిమీటర్ల వర్షం పడింది.

బంగాళాఖాతంలో చెలరేగిన తుపాను దుర్బలమై. వాయుగుండంగా మారిందని, అది మద్రాసుకు 60 కిలోమీటర్ల దూరంలో వున్నదని, మరింత త్రివ్రమై ఎప్పుడైనా కోస్తాను దాటవచ్చునని తెలుస్తున్నది

విశ్వ పాకాం. కోడేరులో 13 సెంటిమీటర్లు, అమలాపురం, తిరుపతిలో 12 సెంటిమీటర్లు వర్షపుం. ఒంగోలు ఆరోగ్యకరం కాకినాడ కళింగపట్నం, నిజాంపట్నం, మచిలీపట్నం బాపట్ల నీరపురం, పొదిలిలలో అయిదు సెంటిమీటర్లకు పైన వర్షాలు పడ్డాయి.

తెలంగాణా ప్రాంతంలో మాత్రం వాతావరణం పొడిగా వున్నది.

వేడు రెండవరోజుకూడా రవాణా వర్తీనులు. రేపులో కార్యకలాపాలు స్తంభించిపోయాయి.

మద్రాసు - గూడూరు రైల్వే లైనుకు గండ్లు

పడిన రైల్వేశాఖ చెందిన మద్రాసు-గూడూరు బ్రాడ్‌గేజ్ సెక్షన్‌లో గండు పడిన కారణంగా నేడు రేపుకోట్ల రైళ్ళను మళ్ళించిటట్లు మరికొన్ని రైళ్ళ రాకపోకలను క్రమబద్ధం చేసినట్లు రైల్వే అధికారులు ప్రకటించారు.

ప్రధాన యాజమాన్యానగిల పర్లిపవర్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ మద్రాసు - తిరుపతి ఎక్స్‌ప్రెస్ బస వర్తీనులను రద్దు చేసింది

అధికవర్షాలవల్ల నిరాశ్రయులైన ప్రజలకు ఆహారపు పొట్లాలను పంచిపెట్టడానికి నగరంలో కార్పొరేషను అధికారులు తగు ఏర్పాటు చేశారు. ఇప్పు కోల్పోయిన వారందరికి కార్పొరేషన్ స్కూల్స్‌లో ఆశ్రయం కల్పించాము.

రైళ్ళలో మార్పులు

పడిన రైల్వేవారు ఇవ్వాళ రేపు రైళ్ళ రాక పోకలలో పలిపి మార్పులు ఇవి

మద్రాసు-నిజాముద్దీన్ లింక్ ఎక్స్‌ప్రెస్. హౌరా-జనతా మద్రాసు బ్లిట్ గుంటూరు స్టేషనుల మధ్య ఒకే రైలుగా ప్రయాణం చేస్తాయి. ఈ రైలు ఆర్కోణం, రేణిగుంట, గూడూరులమీదుగా ప్రయాణం చేస్తుంది.

మద్రాసు బొంబాయి సీల్ ఎక్స్‌ప్రెస్. మద్రాసు-ఇమ్ఫాలు సీ శతాబ్దాలు మద్రాస్ నిజ్రుఖుంద ఇమ్ఫాల్‌లుమధ్య ఒకే రైలుగా ప్రయాణం చేస్తాయి ఈ రైలు ఆర్కోణం, రేణిగుంట, గూడూరులమీదుగా పయనిస్తుంది

సర్కార్ ఎక్స్‌ప్రెస్ మద్రాసు బీచ్ నిజ్రుగుండల మధ్య మద్రాసు-విశాఖపట్నం

(మిగతా 3వ పేజీలో)

లోకంతీరు

"తిరుచిరాపల్లిలో గుర్తు పట్టడానికి వీలుగా జేబు దొంగలనందరిని పోలీసులు పట్టుకుని తిరుక్షవరం చేయించారట !"

"అయితే ఆ వూరికి తిరుపతి యాత్రికులు వెళ్ళాలంటే కష్టమే !"

చైనా మాజీ ఉపప్రధాని టెంగ్‌కు బుల్లెట్ గాయాలు

లోక్యో అక్టోబరు 16— పదవీచ్యుతుడైన చైనా ఉపప్రధాని టెంగ్ సియావోపింగ్ ప్రస్తుతం బుల్లెట్ గాయాలతో ఆసుపత్రిలో వున్నట్లు జపాన్ వార్తాపత్రిక "మైనిచి" నేడు తెలియజేసింది.

మావో చనిపోవడానికి ముందు ఆయనను చూడడానికి బలవంతంగా వెళ్ళబోగా పింగ్ గాయపడినట్లు పత్రిక పేర్కొన్నది

తనను కలుసుకొనడానికి మావో అనుమతించనప్పటికి బలవంతంగా లోపలికి దూరబడబోగా భద్రతాధికారులు పింగ్‌పై కాల్పులు జరిపినట్లు పీకింగ్‌లోని అభిజ్ఞ వర్గాలు తెలియజేశాయని పత్రిక వివరించింది.

అయితే పింగ్ ఎప్పుడు, ఎందుకు మావోను కలుసుకొనప్రయత్నించింది పత్రిక తెలపలేదు

టెంగ్ సియావో పింగ్

దిగువ సీలేరులో రెండవ యూనిట్‌కు వచ్చే 27వ తేదీన ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

హైదరాబాద్. అక్టోబర్ 17— దిగువ సీలేరులో 110 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన చేసే రెండవ యూనిట్‌కు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈ నెల 27వ ప్రారంభోత్సవం చేస్తారు.

రాష్ట్ర విద్యుత్ మండలి అధ్యక్షుడు శ్రీ నార్ల తాతారావు ఈ విషయం ఆంధ్రజ్యోతి వ్రతినిధికి తెలియజేస్తూ, మన రాష్ట్రంలో విద్యుత్ ఉత్పాదనలోను సరఫరాలోను గత సంవత్సరంకన్న ఈ సంవత్సరం తీవ్రస్థితి మెరుగైందని అన్నారు.

దిగువ సీలేరు రెండవ యూనిట్ కూడా ప్రారంభంకావస్తుండువల్ల విద్యుత్ శక్తి పరిస్థితి కొంతవరకు మెరుగు కాగలదన్నారు.

రామన్న కొద్ది మాసాలలో అదనంగా 440 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన ప్రారంభమవుతుందని శ్రీ రావు తెలిపారు. కొత్త గూడెంలో రెండు, నాగార్జునసాగర్ దిగువ సీలేరులో ఒక్కొక్క యూనిట్ వంతున ఈ ఉత్పత్తి ప్రారంభింపగలమని ఒక్కొక్క యూనిట్ 110 మెగావాట్ల ఉత్పాదన చేయగలవని అన్నారు.

శ్రీ వెంగళరావు దూరదృష్టి వల్ల ఆత్మీయ మొత్తంలో విద్యుత్ రంగానికి విడుదల కేటాయింపడం వల్ల గత రెండేళ్ళలో విద్యుత్ ఉత్పాదన గణనీయంగా పెరిగిందని శ్రీ తాతారావు అన్నారు.

మన రాష్ట్రంలో మొత్తం 1110 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన శక్తి వుండగా ఈ నాటికి 871 మెగావాట్ల ఉత్పత్తిచేయగలుగుతున్నామని. ఇది కాలంలో గత సంవత్సరం 847 మెగావాట్లు మాత్రమే ఉత్పత్తిచేశామని అన్నారు.

నిన్నటి రోజు మన రాష్ట్రంలో 760 మెగావాట్లు ఉత్పత్తికాగా ఒక్క దిగువ సీలేరుమంచే 200 మెగావాట్లు ఉత్పత్తిచేయగలిగామని విద్యుత్ ఉత్పాదనలో దిగువ సీలేరు యూనిట్ చాల సంతృప్తికరంగా పనిచేస్తున్నదని అన్నారు

రాష్ట్రంలో గత రెండు మాసాలుగా వర్షాలు పరిస్థితిలున్నా, రాష్ట్రంలో విద్యుత్ శక్తి కొరత లేకపోవడం గమనార్హమని అన్నారు.

ప్రస్తుతం కొత్త మిషనరీ దక్షిణాది రాష్ట్రాలలో 30 నుంచి 40 శాతంవరకు విద్యుత్ కోత వున్నదని అన్నారు.

అల్లర్ల అణచివేతకు రబ్బర్ తూటాలు

న్యూఢిల్లీ అక్టోబర్ 17— అంధ్రను అణచివేయడానికి కాల్పులు జరిపినపుడు కొందరు మరణించడమో గాయపడడమో జరుగుతుంది ఈ ప్రమాదాన్ని తగ్గించడానికి రబ్బర్ బుల్లెట్ల యోగ్యతపైగా శేంద్ర పోం కాలపోలీసు పరిశోధనా విభాగం ప్రయోగించింది

దగ్గరనుంచి ప్రయోగించినపుడు శరీరంలో సున్నితమైన భాగాలకు తూటాలు తగిలితే ఎముకలు విరగడం రక్తస్రావం జరుగుతాయని పరిశోధనా విభాగం ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నది.

అయితే విదేశీణ కోల్పోయిన జన సమూహంపై ఎంతో అవసరమైతేగాని ప్రయోగించరాదని పచ్చినపుడు 26 గజాలలోపు కంటె దూరంలో ప్రయోగించరాదని పోలీసులను కోరింది

దగ్గర నుంచి కాల్పులపలిపి పై ప్రమాదకరమైన గాయాలు మృత్యువు సంభవించకుండా నివారించడానికిగాను తూటాలను కిందకు ప్రేల్చాలని కూడా సూచించింది.

దేశంలో అన్ని ప్రాంతాల పోలీసులకు రబ్బర్ పైరింగ్ తుపాకులను అందజేశాయి ఈ తూటాలను "రయట్ గన్స్"తో ప్రయోగిస్తారు

రియాద్‌లో ఆర్గురు ఆరబ్ నాయకుల సంప్రతింపులు

లెబనాన్‌పై ద్వైపాక్షిక చర్చలకు వీలుగా శిఖరాగ్రసభ వాయిదాకు నిర్ణయం

కయిరో అక్టోబర్ 17— సౌదీ అరేబియాలోని రియాద్‌లో నిన్న జరిగిన ఆరుగురు అరబ్ నాయకుల ఇష్టాగోష్ఠిపూర్వక సమావేశం అర్ధరాత్రి ముగిసింది లెబనాన్‌కు ద్వైపాక్షిక చర్చలు జరగడానికి అవకాశాలను హెచ్చించే విమిత్రం తమ శిఖరాగ్ర సమావేశాన్ని ఆదివారం ఉదయం వరకు వాయిదా వేయాలని వారు నిశ్చయించారు.

లెబనాన్ అంతర్యుద్ధానికి సంబంధించిన వివిధ అంశాల మధ్యగల విభేదాలను తక్కువచేసే విమిత్రం అరబ్ నాయకులు ఇష్టాగోష్ఠిపూర్వక చర్చలు ప్రారంభించినట్లు రియాద్‌నుంచి క్యాటార్ వార్తాసంస్థ తెలుపుతున్నది

సిరియా ప్రెసిడెంట్ హఫేజ్ అస్సాద్‌కు, తాత్కాలిక ప్రెసిడెంట్ అన్వర్ సాదాత్‌కు మధ్య సమావేశాన్ని ఏర్పాటుచేయడానికి సౌదీఅరేబియా ప్రిన్స్ ఫహద్ ప్రయత్నించవచ్చునని ఈ సంస్థ సూచిస్తున్నది.

రియాద్‌కు లెబనాన్, సిరియా అధ్యక్షుల రాక

రియాద్, అక్టోబరు 17— అరబ్ శిఖరాగ్ర సభలో పాల్గొనడానికి లెబనాన్, సిరియా అధ్యక్షులు నిన్న ఇక్కడికి వచ్చారు. వాలస్తీనా విమోచన సంస్థ నాయకుడు యాసర్ అరాఫత్ కూడా ఈ సమావేశంలో పాల్గొనవలసి వుంది.

ప్రెసిడెంట్ అస్సాద్ రియాద్ వస్తూ మధ్యలో అమ్మాన్‌లో ఆగి కింగ్ హుసేన్‌తో చర్చలు జరిపారు. ఈ ఉభయ నాయకులు అమ్మాన్ విమానాశ్రయంలో కరచాలనమన్నారు

అరబ్‌లీగ్ అధ్యక్షుని ప్రకటన

కయిరో, అక్టోబరు 17— నిన్న జరగాల్సిన ఇక్కడి ప్రారంభంకావలసిన అరబ్ శిఖరాగ్ర సభ అయితే అది ఒక ముఖ్యమైన పరిణామం కాగలదని అరబ్‌లీగ్ అధ్యక్షుడు మహమ్మద్ మహమూద్ నిన్న ఇక్కడి అన్నారు

వాలస్తీనా విమోచన సంస్థ రాజకీయ విభాగం అధినేత యాసర్ అరాఫత్ మొదలైన వారితో ఒక ప్రకటనపై సంతకాలు చేసిన తరువాత అరబ్‌లీగ్ అధ్యక్షుడు ఇట్లు అభిప్రాయాన్ని వెల్లడించారు

రియాద్‌లో పరిమితమైన స్థాయిలో జరుగుతున్న శిఖరాగ్ర సభ కయిరోలో శిఖరాగ్ర సభ ప్రత్యామ్నాయం కాగలదని పాలస్తీనా నాయకుడు ప్రకటించారు.

రియాద్ సమావేశం పరిణామ దృష్ట్యా లెబనాన్ సమస్యను పరిష్కరించడం అరబ్ వైఖరులను పునరుద్ధరించడం కయిరో సమావేశం లక్ష్యంగా వుండగలదని ఆయన తెలిపారు.

మద్రాసులో తుపాను బీభత్సం

20 వేల మందికి నిరాశ్రయం

మద్రాసు అక్టోబరు 17 — నేడు మూడవ రోజున కూడా ఇక్కడ ఇంకా వర్షం కొనసాగింది. నగరంలో దాదాపు 20 వేల మంది ప్రజలు నిరాశ్రయులయారు.

మద్రాసుకు ఆగ్నేయంగా సుమారు 60 కిలోమీటర్ల దూరంలో నేటి ఉదయం తుపాను కేంద్రీకృతమైవుంది. అదిక్రోస్తాను దాటే సూచనలు కనపడుతున్నాయి నేటి మధ్యాహ్నంవరకు తుపాను కోస్తాను దాట లేదని వాతావరణ పరిశోధన కార్యాలయం నుంచి అందిన సమాచారం తెల్పుతున్నది.

జింబాబ్వేలో మెజారిటీ పరిపాలన

జెనీవా సభ దోహదం కాగలదని ఇందిరాగాంధి, కౌండాల ఆశాభావం

ఇసాకా అక్టోబరు 17 — జింబాబ్వే సమస్యపై జరిగిన తలపెట్టిన శిఖరాగ్ర సభ జింబాబ్వేలో పల్లజాతివారి మెజారిటీ పరిపాలనకుదారితీయగలదన్న ఆశాభావాన్ని ప్రధాని శ్రీమతి గాంధి, జాంబియా ప్రెసిడెంట్ కెన్నెత్ కౌండా వ్యక్తం చేశారు.

నాయకుల మధ్య జరిగిన చర్చలవల్ల సమస్యపరిష్కారం జాతివివేచనతో సహా పెక్కు అంశాలపై రెండు దేశాల దృక్పథంలో మౌలికమైన సారూప్యతకలదని ప్రధాని తెలిపింది.

జింబాబ్వే ప్రజలు జరుపుతున్న వీరోచిత పోరాటంవల్ల అనుకూల పరిస్థితులు ఏర్పడినట్లు నాయకులు అభిప్రాయపడ్డారు

మెజారిటీవర్గానికి పరిపాలన స్వాతంత్ర్యం కావాలన్న జింబాబ్వే ప్రజల కోర్కెకు ఉపరితలమైన మైనారిటీ ప్రభుత్వం అంగీకరించేటట్లు చేసేందని కూడా వారు అభిప్రాయపడ్డారు

చర్చల అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటనకనుబట్టి ఉభయులూ దక్షిణాఫ్రికా సమస్యలను జింబాబ్వే తాత్కాలిక పరిణామాలను విపులంగా చర్చించినట్లు వెల్లడైంది.

అయితే ప్రకటనలో జింబాబ్వే గురించి స్వల్పంగా ప్రస్తావించారు

ఇదివరకు సదస్సు పలితంగా ఎర్పడే తాత్కాలిక ప్రభుత్వంలో రక్షణ, శాంతి భద్రతల కొనసాగుతున్న శ్వేత జాతీయుల అదీనంలో వుండాలన్న స్మిత్ కోర్కెను దృష్టిలో "తక్షణం మెజారిటీ పాలన" ప్రస్తావన ప్రాముఖ్యత వున్నదిగా తెలుస్తున్నది.

జింబాబ్వే ప్రజలు పోరాటం కొనసాగించాలని, అధికారం నిలంగా ఇదిలో అయ్యేంతవరకు ఉత్తిడి చేయాలని సంయుక్త ప్రకటన పిలుపు ఇచ్చింది.

జింబాబ్వే ప్రజల లక్ష్యసాధనలో సాధ్యమైనంత సహాయం చేయడానికి ఇద్దరు నాయకులు అంగీకారం చేశారు.

కౌండా ప్రకటన

ఆఫ్రికా దక్షిణ ప్రాంతంలో మెజారిటీ పరిపాలన సంప్రదింపుల ద్వారా సాధ్యం కాకపోతే తుపాకి ద్వారానే వచ్చితీరాలని జాంబియా ప్రెసిడెంట్ కెన్నెత్ కౌండా అన్నారు

భారత ప్రధాని శ్రీమతి గాంధి గారు వార్తలందించిన విందులో ప్రసంగిస్తూ అలా అన్నారు.

స్వాతంత్ర్య పోరాటానికి ఆఫ్రికా దక్షిణ ప్రాంతంలో మోజాయి.

"జింబాబ్వే అవతరణకు ఇది అడుగు. సమీపిస్తోంది స్వాతంత్ర్యానికి సమయం వచ్చింది దక్షిణాఫ్రికా జాతి వివక్ష ప్రభుత్వాన్ని తూ స్థాపకం చేసే సమయం కూడా ఆసన్నమైంది.

తర్వాతద్వారా ఆఫ్రికాదక్షిణప్రాంతంలో మెజారిటీ పరిపాలన సాధ్యంకాకపోతే తుపాకి ద్వారా వచ్చి తీరవలసిందే"నని ఆయన వక్కాణించారు.

ప్రధాని శ్రీమతి గాంధి ఇక్కడికి 3200కిలోమీటర్ల దూరానగల శ్వేతనగరంలో రాగిఖనిని కర్మాగారాన్ని ప్రధాని శ్రీమతి గాంధి తిలకించారు.

11.35 కోట్లతో 1977-78 గిరిజనాభివృద్ధి ప్రణాళిక

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

హైదరాబాద్. అక్టోబరు 17—రాష్ట్రంలోని గిరిజనుల అభివృద్ధి కోసం 1977-78 సంవత్సరానికి వార్షిక ప్రణాళికను తయారుచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక సర్వేను చేపట్టినట్లు అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది ఈ వార్షిక ప్రణాళిక పెట్టబడి మొత్తం 11కోటి 35 లక్షల రూపాయలు వుంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం గిరిజనాభివృద్ధి పెట్టబడి 8కోటి లక్షల రూపాయలు.

ప్రణాళిక రచన అక్టోబరు నెలాయి నుంచి ప్రారంభం కావడంతో గిరిజనాభివృద్ధి పథకాల ప్రణాళిక రచనలో పెద్ద మార్పు వచ్చిందని తెలుస్తున్నది.

ఈ మార్పులు వచ్చిన పరిణామంగా గిరిజనాభివృద్ధికోసం రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్థాయిసంబంధ వార్షిక ప్రణాళికలను రూపొందించింది అమలుకోసం పంపిన విశాఖపట్నం. ఆదిలాబాద్, కమ్మం జిలాల ప్రణాళికలను కేంద్ర ప్రభుత్వం అమోదించింది కేంద్రంవద్ద అనుమతికోసం వరంగల్ పశ్చిమ గోదావరిజిలాల ప్రణాళికలు వున్నాయి

తూర్పు గోదావరి శ్రీకాకుళం జిలాల ప్రణాళికలు తయారుచేయవలసి వుంది

గిరిజన సంక్షేమ పథకాల సిబ్బంది పదపోత

గిరిజన సంక్షేమ పథకాలలో పని చేస్తున్న సిబ్బందిలో అవకతవకలున్నవారిని ఏరివేయడం జరుగుతుంది

ప్రస్తుతంవున్న సిబ్బంది పదపోతతో పాటు, డిపార్టుమెంటు కలిగిన అధికారులను గిరిజన సంక్షేమ పథకాలలో నియమించాలని ఇటీవల ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం సూచించింది

ఈ పథకాల నిర్వహణలో అధికారుల

(మిగతా 3వ పేజీలో)

విజయవాడలో తెరపిలేని వర్షం

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

విజయవాడ అక్టోబరు 17— విజయవాడలో నిర్విరామంగా వర్షం పడుతున్నది నిన్న ఆదివారంపగ ఇళ్లులో ప్రారంభమైన వర్షం రాత్రిమంచి ఈ సాయంత్రం వరకు నిర్విరామంగా పడుతూనే వున్నది. ఉరుములుగాలులు వీస్తున్నాయి

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం వల్ల ఆదివారంకావడంవల్ల పట్టణంలో రాకపోకలు మందిగించాయి పట్టణంలోని పలవు ప్రాంతాలు జలమయమయ్యాయి.

ఏలూరు రంజీట్రోఫీ మ్యాచ్ రెండవ రోజు ఆట రద్దు

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

ఏలూరు. అక్టోబరు 17— ఆంధ్ర హైదరాబాద్‌ల మధ్య ఇక్కడ జరుగుతున్న దక్షిణ మండలం రంజీట్రోఫీ మ్యాచ్ నేటి రెండవ రోజు ఆట వర్షం వల్ల రద్దు అయింది.

వాతావరణం అనుకూలంగా వుంటే రేపు ప్రారంభమౌతుంది.

"ఆక్సిజన్ లేకుండా ఎవరెస్ట్ ఎక్కడం అసాధ్యం"

జిల్లుంయా, అక్టోబరు 17— ప్రాణవాయువు లేకుండా ప్రపంచంలో కల్లా ఎత్తయిన ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడం మానవులకు సాధ్యంకాదని బాబ్ కోరీ మార్క్ అన్నారు

నాబ్ కోరీ మార్క్ 8848 మీటర్లు ఎత్తున గల ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన అమెరికను పర్వతారోహకులలో ఒకరు

"అలాంటి ప్రయత్నమే చేయను" అని ఆయన నిన్న ఇక్కడి విలేకరులతో అన్నారు.

శిఖరారోహణ అనుభవాల గురించి మాట్లాడుతూ ఇలా అన్నారు:

"గంటకు 160 కిలో మీటరకు తక్కువ కాని వేగంతో ఈదురు గాలులు వీస్తూ వుంటే అయిదు వెకండ్ల పాటు నివ్వెరపోయాను ఇక అక్కడి నుంచి తిరుగుముఖం పట్టాలని అనుకున్నాను"

పూజ్యులైన మా తండ్రిగారు
శ్రీమంతు రాజా
ఏర్లగడ్డ శివరామప్రసాద్ బహదూర్‌గారు
చల్లపల్ల రాజాగారు
8-10-1976 తేదీన స్వర్గస్థులైరి.
పెద్దకర్మ 22-10-1976. 23 10-1976 తేదీలలో
శివగంగలో (మచిలీపట్నం దగ్గర) జరుపబడును.
S R Y మలిబార్జున ప్రసాద్
చల్లపల్లి 12-10 1976 .. అంకినీడు ప్రసాద్
.. పద్మనాభ ప్రసాద్

ద్వైపాక్షిక చర్చల ద్వారా ఫరక్కా సమస్య పరిష్కారం

జనరల్ అసెంబ్లీలో పెక్కు దేశాల అభిప్రాయం

న్యూఢిల్లీ అక్టోబరు 17— ఫరక్కా బరాజ్ సమస్య ద్వైపాక్షిక సమస్య అని దానిని ఇండియా బంగ్లాదేశ్‌లు ప్రత్యక్ష చర్చలద్వారా పరిష్కరించుకోవచ్చునని ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతున్న పెక్కు దేశాలు భావిస్తున్నాయి ఇటీలో ఆరేడు దేశాలుకూడా ఇదే అభిప్రాయాన్ని వెల్లడించాయి

ఈ విషయాన్ని విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ పరిశీలించి తెలియజేశారు.

జనరల్ అసెంబ్లీ సమావేశాలకు భారత ప్రతినిధివర్గం నాయకుడుగా ఆయన న్యూయార్క్ వెళ్ళి తిరిగి వచ్చిన తరువాత పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ పై విషయం వెల్లడించారు.

1976, అక్టోబరు 18 నుండి నవంబరు 2 వరకు

THE ANDHRA BANK LTD

ఆంధ్రాబ్యాంక్ ఆధ్వర్యంలో
మహిళలు, బాలల పక్షోత్సవం

కోటి పెలుగులు విరజిమ్మే దీపావళి పండుగ సంతోష సౌభాగ్యాలకు సంకేతం. మనం సాధారణంగా ఈ పండుగకు గృహాలంకరణ, క్రొత్తబట్టలు, టపాకాయలు వగైరాలకు అధికంగా వ్యయంచేస్తాము. అయితే, రేపటికోసం పొదుపు చేయటం మన మహిళలకు బాగా తెలుసు.

ఈ పదిహేను రోజులలో మా పథకం దేనిలోనైనా సరే చేరే మహిళలు, బాలలకు ఆకర్షణీయమైన బహుమతులు లక్కీ డ్రా ద్వారా లభిస్తాయి.

ఇతర వివరాలకు మీ సమీపంలోని మా బ్రాంచిని సంప్రదించండి.

దీపావళి శుభాకాంక్షలతో
ది ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్
కేంద్ర కార్యాలయం సులాన్‌బజార్
హైదరాబాద్ — 500 001.

యస్. నాగరాజన్, జనరల్ మేనేజర్.
ఓ. స్వామినాథరెడ్డి, చైర్మన్

ఇ. ఎం. ఇ. 33 వ వార్షికోత్సవాలు

ఆధునిక యుద్ధ తంత్రం - శస్త్రాలు - టాంకులు, విమానాలు మొదలైన యంత్ర రాక్షసుగ్రిని అదుపులో వున్నది.

అపారంగాను అత్యాధునికమైన యుద్ధ సామగ్రిని బాగుచేసే యుద్ధ సన్నద్ధంగా వుంటడానికి యుద్ధరంగంలో ప్రత్యక్షంగా వుండి అప్పటికప్పుడే బాగుచేసే ఇవ్వబడిన భారత సైన్యాలకు అనుబంధంగా ఎలెక్ట్రికల్ మెకానికల్ ఇంజినీర్ల (ఇ. ఎం. ఇ) విభాగం వుంది

ఈ విభాగానికి సికింద్రాబాద్ ప్రధాన కేంద్రం. బరోడాలో అనుబంధ కేంద్రం వుంది. విభాగంలో చేర్చుకునే ముందు రిక్రూట్ (ఈ విభాగంలో పనిచేసే సైనికుని రిక్రూట్ అని పిలుస్తారు) ఇ. ఎం. ఇ. శిక్షణ ఇవ్వడానికి కళాశాల కూడా సికింద్రాబాద్‌లో వుంది.

ఈ నెల 12వ తేదీ నుంచి నాలుగు రోజులపాటు—ఇ.ఎం.ఇ. 33 వ వార్షికోత్సవం. రిటైరు అయిన సిబ్బంది పాల్గొన సమ్మేళనం ఉత్సవాలు సికింద్రాబాద్ కేంద్రంలో జరిగాయి

రిటైర్ అయిన సిబ్బంది గత అనుభవాలు, ప్రస్తుత కవ్వకాలు ప్రభుత్వానికి కల్పించవలసిన సౌకర్యాలపై ఈ సమ్మేళనంలో ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది.

సమ్మేళనం అయిదు సంవత్సరాల కొకసారి జరుగుతుంది. గత సమ్మేళనం ఏడు సంవత్సరాల క్రితం జరిగింది

ఇ. ఎం. ఇ. లోని సిబ్బంది సాంకేతిక నైపుణ్యంలో ప్రపంచంలోని ఏ ఇతర దేశాల సైనిక సాంకేతిక నైపుణ్యంలోను తీసిపోరు. అత్యున్నతమైన ప్రమాణాలు నెలకొల్పి వీరు భారతదేశానికి గర్వకారణంగా వున్నారు.

ఇటీవలి కాలంలో ఇది పాల్గొనిన ప్రధాన విదేశీ యుద్ధతంత్ర నిపుణులను కూడా తంత్రమూల్యాలను కలిగించింది.

యుద్ధ సంబంధమైన అత్యాధునిక మైన యంత్ర రాక్షసుగ్రిలో దిన్నైనా వాడకం క్రి. బాటిని బాగుచేసే సమర్థత మనవారికి వున్నది.

1971 లో జరిగిన భారత - పాక్ యుద్ధంలో ఇ ఎం ఇ విభాగం చేసిన కృషిని అప్పటి భారత సేనాధిపతి ఫీల్డ్ మార్షల్ మానెక్ షా ప్రస్తుతమూ మన విజయానికి ఈ విభాగం అందించిన సహకారం ప్రధానంగా చెప్పుకోవాలని అన్నారు

కాశ్మీర్ రంగంలో ఒకసారి శత్రువులకు కనుమలో 11 వేల అడుగుల ఎత్తునవున్న ప్రదేశంలో టాంకులు తీసుకువెళ్ళవలసిన అవసరం వచ్చింది. సమతల ప్రదేశంలో టాంకులు విడిభాగాలమనిపిస్తే పైకిఎక్కించి అక్కడ మళ్ళీ అమర్చి, వాటిని యుద్ధ సన్నద్ధం చేయడంలో ఇ. ఎం ఇ చూపిన నైపుణ్యం వూహించరానిది సైనికారి కారులకే వింతగా తనిపించింది.

యుద్ధరంగంలో - చెరిపోయిన టాంకులను, మోటారు వాహనాలను ఏకంగా మన మరణుపాలయిన శత్రువుల దాడిని సైతం లక్ష్యపెట్టకుండా తీసుకు వచ్చి, వాటిని బాగుచేసి మరువటిరోజునే వాటిని సిద్ధపరతడం-యుద్ధ సమయంలో ఇ.ఎం.ఇ. వారి నిత్యకృత్యం!

ఈ నాలుగు రోజుల కార్యక్రమంలో-ఈ విభాగానికి చెందిన సాంకేతిక ప్రదర్శనాల విశేష ఆకర్షణ.

టాంకులు, వాటి విడిభాగాలు శత్రు సైనికులు పాతరవేసిన బాంబులను కనిపెట్టే యంత్రాలు, వాటిని వెనకి తీసే యంత్రాలు శత్రు విమానాలను కనిపెట్టే యంత్రాలు- అని పనిచేసే విధానం మొదలైనవి అమర్చారు.

ఈ కేంద్రంలోని సిబ్బంది శేవలం బ్యాటరీతో నడిచే స్కూటర్. కారును కూడా రూపొందించి ప్రదర్శించారు. ఇది మనవారు సాంకేతిక నైపుణ్యానికి మచ్చుతునకలని చెప్పుకోవచ్చు

13వ తేదీ రాత్రి 1300 మంది టార్చిలైట్లు పట్టుకొని జరిపిన కవాతు ఆకర్షణీయం.

14 వ తేదీన భారత వైమానిక దళానికి చెందిన 44 మంది పారాట్రూపర్ ఎయిర్ క్రాఫ్ట్ 1400 అడుగుల ఎత్తునుంచి పారాచూట్స్ ద్వారా దిగుతూ జరిపిన కవాతు కూడా గగుర్పాటు కలిగిస్తుంది.

ప్రస్తుత ఇ ఎం. ఇ. సిబ్బందికి ముందు భారతదేశంలో 1939 లో కొలిపారిగా రాయల్ ఇండియన్ ఆర్మీ సర్వీసెస్ కోర్ప్సుకు సాంకేతిక విభాగంగా అవతరించింది.

ఇ. ఎం. ఇ. దళంవారి ఎంబ్లెం

ఆ తరువాత 1943 సేనెలలో బ్రిటన్ కేంద్ర కోర్ప్స్ ఆఫ్ రాయల్ ఎలెక్ట్రికల్ అండ్ మెకానికల్ ఇంజనీర్స్ ఏర్పడింది క్రమేణా భారతదేశం కేంద్రంగా మారింది. ఈ దళంలో అమెరికా టాంకులు ఇక్కడికి వచ్చినప్పుడు, వాటిని అమర్చడం, నిర్వహించడం, బాగుచేయడం సాంకేతికంగా ఇబ్బంది వచ్చింది 1948 మే నెలలో కోర్ప్ ఆఫ్ ఇండియన్ ఎలెక్ట్రికల్ అండ్ మెకానికల్ ఇంజనీర్స్ ఏర్పడింది తరువాత ఈ రెండింటిని విలీనం చేస్తూ అక్టోబర్ 16 1948 లో చేశారు.

భారతదేశంలో ప్రజాస్వామ్యంగా ప్రకటించిన జనవరి 26, 1950లో కోర్ప్స్ ఆఫ్ ఇండియన్ ఎలెక్ట్రికల్ అండ్ మెకానికల్ ఇంజనీర్స్‌లోంచి ఇండియన్ అన్న పదాన్ని తొలగించారు. అప్పటినుంచి దానికి ఇ ఎం ఇ అని పిలవడం ప్రారంభించారు

ప్రస్తుతం ఇ ఎం ఇ కేంద్రంలో అత్యాధునికమైన యుద్ధ పరికరాల విన్యాహణ శిక్షణ ఇస్తున్నారు.

"విద్యుత్ర్తరమ్యం సర్వ హింతడ మే కర్తవ్యం" అన్నదే ఈ విభాగం లక్ష్యం.

—పి. దామోదరస్వామి



పారాచూట్‌ల సహాయంతో విమానం నుంచి క్రిందికి దిగుతున్న సైనికులు

ఖర్చుల తగ్గింపుకు విజయవాడ సూపర్‌బజార్ కృషి

రాష్ట్రంలో బాగా పనిచేస్తున్న సూపర్ బజార్ ఏది అని ఇటీవల ఇక్కడకు వచ్చిన సహకార సంఘాల రిజిస్ట్రారును విలేకరులు అడిగినప్పుడు ఆయన ఎటి వంటోటం లేకుండా విజయవాడ సూపర్ బజార్ అని సమాధానం చెప్పారు. కడచిన కొన్ని సంవత్సరాలుగా వరుసగా లాభాలు ఆర్జించడమే దాని సక్రమ నిర్వహణకు చిహ్నంగా భావించవచ్చునని కూడా ఆయన అన్నారు

లాభాలు ఆర్జించడమే ప్రధానమైన కొలబద్దగా పెట్టుకోలేకపోయినప్పటికీ, నిత్యావసరాలు దొరకనప్పటికీ ఎట్టణ పౌర సరఫరా వ్యవస్థలో కంట్రోల్ వస్తువుల సంపిణీలోను, కొరత సమయాలలో ఆయా వస్తువుల నిర్మిత సంపిణీకి అధికారులకు ప్రత్యామ్నాయ వ్యవస్థగా పనిచేయడంలోను విజయవాడ సూపర్ బజార్ నిర్వయంగా ప్రధానపాత్రనే వహిస్తున్నది.

ఉక్కొర సంపిణీలో ప్రయోగాలు దుకాణాల అమరికపం తర్వాత ఇటీవల పలువురు సూపర్‌బజార్ దుకాణాలకు తమ కాండ్లను మళ్ళించుకోవడానికి చేస్తున్న ప్రయత్నాన్ని ఇందుకు ఉదాహరణగా కూడా పేర్కొనవచ్చు.

నేత్రదృష్టిని అలావుంచి అర్థికపరంగా చూస్తే మొదటి సంవత్సరమైన 1970-71 మినహా కడచిన అయిదేళ్ళుగా విజయకృష్ణ సూపర్‌బజార్ లాభాలను గడిస్తూనే వుంది ఇందులో 1974-75 లో అత్యధిక లాభం దాదాపు రెండున్నర లక్షలను సూపర్‌బజార్ సంపాదించింది. క్రితం ఏడాది లాభం 91 వేలకు తగ్గిపోయింది.

లాభాలు తగ్గిపోవడానికి కారణం వ్యాపారం తగ్గిపోవడమే. గత ఏడాది నుంచి నిత్యం సరఫరా మందులుకావడంతో సూపర్‌బజార్ అమ్మకాలలో చక్కెర తర్వాత ప్రధాన భాగా అయిన నిత్యం విక్రయం గణనీయంగా తగ్గిపోయింది. 1974-75 లో మొత్తం వ్యాపారం 408 లక్షలు కాగా, 1975-76లో అమ్మకాలు 289 లక్షలకు తగ్గిపోయాయి. ఈ సంవత్సరం కూడా ఇదే స్థితి కొనసాగుతున్నది.

ఈ పరిస్థితిలో పయత్నం తమ సూపర్ బజార్‌కు ఈ ఏడాది లక్ష రూపాయలకు తక్కువ లాభం వుండబోదని మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె సూర్యారావు నిశ్చయం వ్యక్తం చేశారు. తగ్గిపోయిన అమ్మకాలకు అనుగుణంగా కొన్ని డిపోలను మూసివేసి వ్యయాన్ని తగ్గించే కార్యక్రమాన్ని కూడా ఆయన చేపట్టారు

గతంలో 103 డిపోలు వజ్రాణం వివిధ ప్రాంతాలలో వుండేవి వీటిలో ఇప్పుడు 88కు తగ్గించారు. ఇంకా 15 డిపోలను మూసివేయబోతున్నారు. అయితే నిర్వహించిన తిసివేయడం జరగదని కొత్తగా ప్రారంభించనున్న కొన్ని డిపోలను, ఇతర అవసరమైన చోట్ల వారిని నియమించడం జరుగుతుందని శ్రీ సూర్యారావు హామీ ఇచ్చారు.

కొత్తగా విద్యారావుపురంలోని ఆర్. టి. సి. వర్క్ షాపుల వద్ద విశాలాంధ్ర కార్యాలయంలో పాలపొడి కర్మాగారంలో గుణదల ఎనిశేహాడులలో డిపోలు తెరవనున్నారు 300కు పైబడి ఉద్యోగులు వున్న పారిశ్రామిక సంస్థలలో సూపర్‌బజార్ డిపోలు తెరవడానికి సిద్ధంగావుంది అయితే ఆ డిపో స్వయంపోషకం కాగలిగివుండాలి. యాజమాన్యం హామీపై డిపోలలో ఉద్యోగులకు అప్పులు కూడా ఇస్తారని మేనేజింగ్ డైరెక్టర్ తెలిపారు

పొదుపు కృషిలో బాగంగా, చిన్న మొత్తాలలో డిపోలకు సరకులు అందజేయడానికి మిటు బివవర్ టంరను ఉపయోగిస్తున్నట్లు. గోల్డ్‌బాండ్ స్టాంపులను ప్రత్యేకంగా ప్రవేశపెట్టడం జరిగిందని శ్రీ సూర్యారావు తెలిపారు. ముక్కిపేటలోని 9 డిపోలలో సరకుల విక్రయాన్ని మినీ సూపర్‌బజార్‌లలో మాదిరిగా ప్రవేశపెట్టేవుద్దు కూడా ఆయన చెప్పారు.

కొరత సమయంలో మార్కెట్ కన్న తక్కువ ధరకు సూపర్‌బజార్‌లోను, లబ్బీపేట, బెంకి కంపెనీ, సత్యనారాయణపురం మినీ సూపర్‌బజార్‌ల ద్వారాను వేరుశనగ నూనె సరఫరాకు చేసిన కృషి కూడా ఆయన ప్రస్తావించారు. గతంలో పలు విదేశీ వస్త్రాల అమ్మకాన్ని కూడా సూపర్‌బజార్ త్వరలోనే పెద్దయెత్తున చేపట్టనున్నది.

సూపర్‌బజార్ కార్యాలయం ప్రస్తుతం అద్దె భవనంలో వున్న విషయాన్ని ఆయన ప్రస్తావించి, త్వరలోనే వాణిజ్య లక్షిలాయాల అద్దెతో సూపర్‌బజార్ భవనం పై అంతస్తు నిర్మించనున్నట్లు తెలిపారు. పథకాలు సిద్ధమయ్యాయని, అనుమతి కోసం వేచివున్నామని ఆయన తెలిపారు పై అంతస్తు కూడా నిర్మాణం అయినపుడు, మరికొన్ని కౌంటర్లు పైన ఏర్పరిచేకాక, పెద్దమొత్తంలో ఇప్పుడు చెల్లిస్తున్న అద్దె కూడా మిగులుతుంది

—"ఆంధ్రజ్యోతి ప్రతినిధి"
విజయవాడ

ప్రగతిపథంలో కొవ్వూరు డివిజన్



ధాన్య పేకరణలో వళ్ళిన గోదావరి జిల్లా రాష్ట్రంలో అగ్రగామిగా వుండడమేగాక మొత్తం వళ్ళిన బెంగాల్ రాష్ట్రంలోకంటె ఈ జిల్లాలో ఎక్కువ ధాన్య పేకరణ జరిగిందని ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు వర్ణించారు. జిల్లా కలెక్టర్ శ్రీ జి. కుమారస్వామిరెడ్డి ఆధ్వర్యంలో ఈ జిలా అన్ని రంగాలలో పురోగమిస్తున్నదనటంలో అతిశయోక్తి లేదు

ఈ జిల్లాలో మూడు రెవిన్యూ డివిజన్లు ఏలూరు, నర్సాపురం కొవ్వూరు వున్నాయి. జిల్లాలోని 16 పంచాయతీ సమితులలోను ఏడుసమితులు ఒక్క కొవ్వూరు రెవిజనులోనే వున్నాయి. ఈ రెవిజనులో జుట్టాయపాలెం పోలవరం గిరిజన సమితులులేకాక పెనుమంట్ర, పెనుమంట్ర సమితి గూడెం గోవాలపురం, పోలవరం సమితులు కూడా వున్నాయి

ఈ రెవిజన్ పరిధిన వర్గాలకు ఋణ సహాయాన్ని అందజేయడంలోను, కుటుంబ నియంత్రణ కార్యక్రమాల అమలులోను, వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలు అమలులోను కొత్త పరివంగడాలు వేయడం ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టడంలో ఆదర్శప్రాయంగా వుంది. ప్రగతిపథం పురోగమిస్తున్నది.

ఈ రెవిజన్‌లోని 9 సమితులలో మొత్తం 22,56 682 రూపాయల మేరకు ఋణసహాయం అందజేశారు. 4454 కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు జరిగాయి ఇందులో పెనుమంట్ర సమితిలో 5,77,445 రూపాయల మేరకు ఋణ సహాయం అందజేశారు. 1 040 కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు జరిగాయి. ఈ ఋణసహాయం సమాజంలో బలహీన వర్గాల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి ఎంతగానో తోడ్పడింది.

భూకమతాల పరిమితి చట్టాన్ని అనుసరించి ఈరెవిజన్‌లో 736 ఎకరాల మిగులు భూమిని ప్రభుత్వానికి అప్పగించడం జరిగింది. భూమిలేని పేదలకు 570 ఎకరాలు పంపిణీ చేశారు.

దేశంలో అత్యున్నత పంచాయతీగా ఎన్నికైన అత్తిలి గ్రామం కొవ్వూరు రెవిన్యూ డివిజన్‌లోనిదే జిలాలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలలో పెక్కు బహుమతులు ఈ డివిజనుకే లభించాయి. 1975-76 సాలు పంచాయతీ అదికి దిగువదిని సంపాదించడంలో జిలాలో ఉత్తమ పంచాయతీగా పెనవలిసమితి ఎన్నికకాబడి రాష్ట్ర ప్రభుత్వం చే ట్రాఫీని బహుమతి పొందిన ఘనత కొవ్వూరు డివిజనుకు దక్కింది. ఈ కృషికి అప్పటి సమితి అధ్యక్షులు శ్రీ పిందివోలు మృత్యుంజయరావు నేటి సమితి బాకుడెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ వై. వ్యాసకుమార్ కారకులు.

ఉత్తమ గ్రామంగా పెనవలి సమితికి చెందిన మొయ్యేరు గ్రామం 1050 ఎకరాలలో నూతన పరివంగడాలు చేపట్టి అత్యధిక దిగుబడి సంపాదించి ప్రభుత్వం వద్దనుంచి రెండువేల రూపాయల బహుమతి పొందింది. ఉత్తమ వ్యవసాయాదికారిగా పెనవలి సమితికి చెందిన శ్రీ వి. వెంకటేశ్వర్లు 43,000 మెట్రిక్ టన్నుల విత్తనాలు సరఫరాచేసి 8 240 ఎకరాల భూమిని సాగులోనికి తిసికొని వచ్చుటయేగాక అనేక విధాలైన వ్యవసాయ పరిశోధనలు చేపట్టి ప్రభుత్వం వదనుంచి 250 రూపాయల బహుమతి పొందారు ఉత్తమ గ్రామాభివృద్ధి అధికారిగా పెనుమంట్ర సమితికి చెందిన శ్రీ బి హెచ్. పరశురాం 6,500 మెట్రిక్ టన్నుల విత్తనాలు సరఫరాచేసి 5215 ఎకరాలలో క్రొత్త పరివంగడాలు వండించడంలో తొమ్మిది 150 రూపాయలు నగదు బహుమతి పొందారు.

జిలాలో ప్రతి సంవత్సరం జరుపుకున్న వ్యవసాయ వారిత్రామిక ప్రదర్శనలలో పెక్కు బహుమతులు ఈ కొవ్వూరు డివిజనుకు లభించాయి కొవ్వూరు ఒక విశేష వ్యవసాయ సలహా కేంద్రముగా ఎన్నికైన పెనవలి సమితి తేతలి గ్రామంలో వ్యవసాయాధికారి శ్రీ ఆర్. ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "10వ వాడియంటలు వార్షికోత్సవం" జరిపింది ఆకాశవాణి ప్రసారాలు విక్రయాన్ని మినీ సూపర్‌బజార్‌లో మాదిరిగా ప్రవేశపెట్టేవుద్దు కూడా ఆయన చెప్పారు.

కొరత సమయంలో మార్కెట్ కన్న తక్కువ ధరకు సూపర్‌బజార్‌లోను, లబ్బీపేట, బెంకి కంపెనీ, సత్యనారాయణపురం మినీ సూపర్‌బజార్‌ల ద్వారాను వేరుశనగ నూనె సరఫరాకు చేసిన కృషి కూడా ఆయన ప్రస్తావించారు. గతంలో పలు విదేశీ వస్త్రాల అమ్మకాన్ని కూడా సూపర్‌బజార్ త్వరలోనే పెద్దయెత్తున చేపట్టనున్నది.

కొవ్వూరు డివిజనులో పాలపొడి కర్మాగారంలో గుణదల ఎనిశేహాడులలో డిపోలు తెరవనున్నారు 300కు పైబడి ఉద్యోగులు వున్న పారిశ్రామిక సంస్థలలో సూపర్‌బజార్ డిపోలు తెరవడానికి సిద్ధంగావుంది అయితే ఆ డిపో స్వయంపోషకం కాగలిగివుండాలి. యాజమాన్యం హామీపై డిపోలలో ఉద్యోగులకు అప్పులు కూడా ఇస్తారని మేనేజింగ్ డైరెక్టర్ తెలిపారు

పొదుపు కృషిలో బాగంగా, చిన్న మొత్తాలలో డిపోలకు సరకులు అందజేయడానికి మిటు బివవర్ టంరను ఉపయోగిస్తున్నట్లు. గోల్డ్‌బాండ్ స్టాంపులను ప్రత్యేకంగా ప్రవేశపెట్టడం జరిగిందని శ్రీ సూర్యారావు తెలిపారు. ముక్కిపేటలోని 9 డిపోలలో

ఆర్థిక కార్యక్రమం అమలులో నెల్లూరు జిల్లా ప్రగతి

భూమి లేని వ్యవసాయ కూలీలకు భూములను, ఇళ్ళ స్థలాలను త్వరితగతిన కేటాయించి 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలులో నెల్లూరు జిల్లా గణనీయమైన ప్రగతిని సాధించింది. ముఖ్యంగా సమాజంలోని అర్థిక సంక్షామాలకు పేద్యుద్ధు కులాలకు. పేద్యుద్ధు కులాలకు వెనుకబడిన తరగతులకు చెందిన వారి స్థితిగతులను మెరుగుపరచేందుకు జిల్లాలో అన్నివిధాల కృషి జరుగుతున్నది

1971జనాభా లెక్కల ప్రకారం నెల్లూరు జిల్లా జనాభా 16,09 619 ఈ జనాభాలో పేద్యుద్ధు కులాలకు చెందినవారు 3 17, 591 మంది, పేద్యుద్ధు తెగలకు చెందినవారు 1.30 277 మంది వున్నారు. జిల్లా జనాభాలో వెనుకబడిన తరగతులకు చెందినవారి జనాభా 3 18 లక్షలు.

నెల్లూరుజిల్లాలో ఇటువంటిదూనవసరలేని గ్రామీణ విడుపేద కూలీలకు ఉచితంగా ఇళ్ళ స్థలాలను కేటాయించే కార్యక్రమం ఎటవ్వంగా అమలుజరుగుతున్నది. ఈ విధయమై జిల్లాకలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి సమాజంలోని బలహీనవర్గాలకు ఉచితంగా ఇళ్ళ స్థలాలను కేటాయించేందుకు 75-76 సంవత్సరంలో 23 73 561 రూపాయలు ఖర్చుచేశారు. ఈ సంవత్సరానికి 17.53 లక్షల రూపాయలు కేటాయించారు

నెల్లూరు జిలాలోని 1.151 గ్రామాలకు 400 గ్రామాలలో 28,714 ఇళ్ళ స్థలాలు ఇంతవరకు కేటాయించబడినవి. 220 గ్రామాలలోని భూమిలేని వ్యవసాయ కార్మికులకు, గ్రామీణ వృత్తికళాకారులకు ఇళ్ళస్థలాలు సమకూర్చవలసిన అవసరమున్నందున ఈ విషయమై పరిశీలనలు జరుగుతున్నవి.

గ్రామీణ ప్రాంతాలలోని భూములు లేని పేదలు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ వృత్తి కళాకారులు ఆక్రమించుకొనుండలో నివారా లెప్పరచుకొన్న నివేశన స్థలాలపై వారికి యాజమాన్యపు హక్కును కలిగించేందుకు ప్రభుత్వంచేసిన ఆర్డినెన్సు వల్ల 1,487మందికి ప్రయోజనం కలిగింది.

బెస్తల సంక్షేమానికి కృషి

20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం కింద 75-76 సంవత్సరంలో బెస్తల సంక్షేమం కోసం అనేక చర్యలు గైకొనబడి సబ్సిడీ రేట్లలో 1 47,956 రూపాయల విలువచేసే నైలాన్ దారాన్ని 505 మంది బెస్తలకు ఋణంగా 3 60 730 రూపాయల ఖరీదు చేసే నైలాన్ దారాన్ని 880 మంది బెస్తలకు సంపిణీ చేశారు త్వరలో మరి 800 మందికి ప్రయోజనం కలిగే అవకాశముంది.

సముద్రతీర గ్రామమైన ఇసుకపలలో సరిపరాలలోని 138 మంది బెస్తలకు బోట్లను నైలాను వలలను సరఫరా చేసేందుకు జిల్లా వెనుకబడిన తరగతుల పేద్యుద్ధు కులాల ఆర్థిక సహాయ సంస్థ 51 వేల రూపాయలు మంజూరుచేసింది.

కావలి తాలూకాలోని ఆరు చెరువులలో చేపలు పెంచేందుకు చెరువుల పునరుద్ధరణ కార్యక్రమానికి 45 125 రూపాయల మంజూరుకు జిల్లా పరిషత్ సిద్ధంగా వుంది.

ఇటీవల ఏర్పడిన ఎనిమిది బెస్తలసహకార సంఘాలతో కలుపుకొని జిలాలో మొత్తం 69 బెస్తల సహకార సంఘాలున్నవి బెస్తల సంక్షేమానికి 12 లక్షల రూపాయలతో కొన్ని పథకాలను జిల్లా కలెక్టరు రూపొందించి వాటివిరాష్ట్ర వెనుకబడిన తరగతుల ఆర్థిక సహాయ సంస్థ ఆమోదానికి పంపారు. ఈ పథకంవల 1.860 మంది బెస్తలకు ప్రయోజనం కలుగుతుంది.

"ఆంధ్రజ్యోతి" విలేకరి,
గూడూరు

అప్‌గ్రేడ్ చేయదగిన జగ్గయ్యపేట పంచాయతీ

సుమారు రెండు వేల సంవత్సరాల చరిత్ర కలిగి పొద్దు క్షేత్రంగా వినుతికెక్కి బండారుతల్లి బ్యాక్తి బార్డించిన జగ్గయ్యపేట ప్రస్తుత కాలంలో ఎదుగు బొదుగు లేకుండా వున్నది గత కీర్తి ఉజ్వలతతో పాటు ప్రస్తుత స్థితిని కూడా గమనించి, అభివృద్ధిమార్గాల నిర్వేషించవలసివుంది.

1866 సంవత్సరంలో జగ్గయ్యపేట పంచాయతీ స్థాపించబడింది. 90 సంవత్సరాలైనా ఇంకా మేజరీ పంచాయతీగానే మిగిలి వుంది. 1911 జనాభా లెక్కల ప్రకారం జనాభా 18 867 ప్రస్తుతం 20 వేలదాకా వుంటుంది పంచాయతీ ఏరియా మూడు చదరపు మైళ్ళు

దాదాపు 178లో మీటర్ల విడివిగల రోడు పంచాయతీ పాలనాధికారంలో వున్నాయి. డ్రైనేజి సిస్టము ఎట్టణ మంతటికీ సంబంధించి లేనందున, రోడ్డుపక్కన పరిగా లేనందున వర్షాకాలం పొర తవిలిం ఇంకా దుర్భరంగానే ఇబ్బన్నది దోమలకు క్రమశిక్షణ చెందిన ఈ ఎట్టణంలో దోమల బెడద తగ్గకపోగా క్రొత్తగా సీతారామపురం ప్రాంతాలకు కూడా విస్తరించింది.

కూరగాయల మార్కెట్ ప్రత్యేకంగా లేనందున ప్రధాన కూడలివద్ద కూరగాయల అమ్మకం రోడ్డుప్రక్కన జరుగుతున్నది.

గత ఆర్థిక సంవత్సరంలో పంచాయతీ ఆదాయం రు 4 14 987, లైబ్రరీ సెస్సు డివాజిట్లు వంటివి పోగా నికరాదాయం రు. 3,81 000. ఇందులో ఇళ్ళ పన్నుద్వారా 1 లక్ష 15 వేల ఆదాయం వచ్చింది. అంతకుముందు సంవత్సరంలో వినోదపు పన్నుద్వారా 50 వేల కన్నా తక్కువ ఆదాయం రాగా. గత సంవత్సరం 1 లక్ష 15 వేల పైచిలుకు వచ్చింది.

గత సంవత్సరం పంచాయతీ వ్యయం రు 3,98 810. ఇందులో ఎస్టాబిషిమెంటు బిల్లులు విద్యుద్శక్తి బిల్లులే అత్యధికం. ఏకారణా ఎట్టణ అభివృద్ధికి సమగ్ర పథకాన్ని రూపొందించి అమలుచేయగల ఆర్థిక స్థోమత పంచాయతీకి లేదు

జగ్గయ్యపేటలో రక్షిత నీటి పథకం విస్తరణ పథకానికి గత నెలలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు శంకుస్థాపన చేశారు. దీనికి 3 లక్షల 65 వేలు ఖర్చు అవుతుందని అంచనా ఈ పథకం పలప అదనంగా 200 స్ట్రీటు ఎంపులకు 15 బజారు పంపులకు కనెక్షన్లు ఇవ్వడానికి సాధ్యం ఏర్పడగలదు ప్రస్తుతం పంచాయతీ నీటి సరఫరా లేని ఆర్. టి సి డిపో ప్రాంతం నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఉద్యోగుల కాలనీ ప్రాంతాలకు కూడా దీని వలన నీటి సమస్య తీరగలదు ఈ పథకానికి అయ్యేఖర్చులో 25 శాతం ప్రభుత్వ గ్రాంటుపోను మిగిలినది పంచాయతీ భరించవలసి వుంది. అయితే పంచాయతీ ప్రస్తుత ఆర్థిక స్థోమత దృష్ట్యా 75 శాతాన్ని ప్రభుత్వం గ్రాంటుగా ఇవ్వాలని ఈప్రాంత ప్రతినిధులు ముఖ్యమంత్రిని కోరడం జరిగింది

పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధిచేసి పౌర సౌకర్యాలను ఇతోధికంగా మెరుగు చేయడానికి సమర్థమైన పాలనకు జగ్గయ్యపేటను మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేయవలసిన సమయం ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు

—"ఆంధ్రజ్యోతి" విలేకరి,
జగ్గయ్యపేట

బార్లపూడి యువజన సంఘం ఆదర్శ సేవలు

కృష్ణా జిలా దివి తాలూకాలో బార్లపూడి అనే కుగ్రామంలో 27 సంవత్సరాల క్రితం కొద్దిమంది యువకులతో ప్రారంభమైన జయభారతి యువజన సంఘం గ్రామాభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్ట ఇతర గ్రామాలకు ఆదర్శప్రాయంగా రూపొందింది.

ఈ యువజన సంఘ సభ్యులు పరికోటలో వాల్గొని, ఎండబోదెను త్రవ్వి ఆ దిబ్బతో గ్రంథాలయ భవనాన్ని నిర్మించుకున్నారు. ఈ గ్రంథాలయాన్ని 1965 లో రిజిస్టర్ చేశారు.

అంతేగాకుండా ఈ యువజన సంఘం నిరక్షరాస్యత నిర్మూలనకు రాత్రిపూట పాఠశాలలను హరిజనులకు వయోజన విద్యా కేంద్రాలను నిర్వహించింది.

వ్యవసాయ రంగంలో కూడా గణనీయమైన కృషి చేశారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టడానికి అధికారులకిచ్చే పరివంగడాల వినియోగానికి ఈ యువజన సంఘం ఎంతగానో కృషి చేసింది గ్రామీణ ప్రజల ఆదాయాన్ని పెంపొందించడానికి తోడ్పడేవిధంగా కోళ్ళ పెంపకం కూరగాయల పెంపకం వంటి కార్యక్రమాలను కూడా చేపట్టింది.

1965లో బార్లపూడి గ్రామంలో ఒక యువజన శిబిరాన్ని నిర్వహించారు ఈ శిబిరం యువకులలో సూతన ఉత్సాహాన్ని కలిగించింది.

1966 లో జయభారతి యువజన సంఘ సౌజన్యంతో బాక్స్‌లాయి యువజన సంఘం అధ్యర్యాన జిలా నాయిలో అటల పోటీలు నాటక నాటిక పోటీలు వ్యాసరచన చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరిగింది ఈ యువజన సంఘం గ్రామంలో రెండేళ్ళ పాటు సహకార సంఘాన్ని కూడా నిర్వహించింది.

గ్రామంలో యువజన సంఘ కార్యాలయ భవన నిర్మాణానికి కృషి చేస్తున్నారు ఈ భవన నిర్మాణానికి ఇప్పటికి 15 వేల రూపాయలు ఖర్చుచేశారు. అంతేగాకుండా వారి సేకరణ కేంద్రం భవనాన్ని కూడా నిర్మిస్తున్నారు.

జయభారతి యువజన సంఘం సహకారంతో నెహ్రూ యువక కేంద్రం 1976 నవంబర్‌లో మూడు రోజులపాటు యువజన శిబిరాన్ని నిర్వహించారు.

రాష్ట్ర యువజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కుమారి దాసిరెడ్డి సీతాదేవి ఇటీవల బార్లపూడి గ్రామం సందర్శించి యువజన సంఘం చేపట్టిన కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు

ఈ యువజన సంఘం నిర్వహిస్తున్న గ్రంథాలయంలో ప్రస్తుతం మూడు వేల వరకు పుస్తకాలు వున్నాయి.

ఈ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ కోనేరు పాండురంగారావుకాగా ప్రస్తుత అధ్యక్షుడు శ్రీ కోనేరు కుటుంబరావు.

ఒక విలేకరి, అవనిగడ్డ.

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

1976 అక్టోబరు 18 సోమవారం
శ్రీ సర్వనామ సంవత్సర
ఆశ్వయుజ బహు దశమి: రా॥ 1-13
ఆశ్లేష: రా॥ 9-42
వర్జ్యం: ఉ॥ 10-38 నుంచి 12-13 వరకు
* * *
1976 అక్టోబరు 19 మంగళవారం
శ్రీ సర్వనామ సంవత్సర
ఆశ్వయుజ బహు ఏకాదశి: రా॥ 11-21
మఘ: రా॥ 8-39
వర్జ్యం: ఉ॥ 9-10 నుంచి 10-42 వరకు
మరల తె॥ 4-04 నుంచి 5-33 వరకు

చిత్రసీమ

భిన్నత్వంలో ఏకత్వం

ఈనాడు సమాజంలో పేరుకుపోయివున్న కూపస్థ మండూకాభిప్రాయాలకు స్వస్తి చెప్పి, భిన్నత్వంలో ఏకత్వాన్ని జాతీయత కుల వర్గ రాహిత్యమైన నవ సమాజ నిర్మాణ కోసం పాటుపడాలనే ఆదర్శంతో నవత ఆర్ట్స్ సంస్థ నిర్మిస్తున్న 'అమెరికా అమ్మాయి' చిత్రం నిర్మాణం పూర్తి అయింది.

శ్రీధర్, రంగనాథ్ గుమ్మడి రాజబాబు కాంతారావు అర్జా జనార్దనరావు, శరత్‌బాబు, దేవయాని, రమాప్రభ దీప, సందీరాయి గిరిజ గిరిజారాణి ప్రధాన పాత్రలు ధరించిన 'అమెరికా అమ్మాయి' చిత్రానికి ప్రముఖ దర్శకుడు వి గీతం

"కులమత వివక్షత లేకుండా ఇళ్ళస్థలాల పంపిణీ"

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బాపట్ల, అక్టోబరు 16— కులమత వర్గ వివక్షత లేకుండా నివేశనస్థలాలు లేని అన్ని వర్గాల ప్రజలకు నివేశన స్థలాలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని రానున్న సంవత్సరం నుంచి ప్రభుత్వం చేపడుతున్నదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేటి పాయంత్రం ఒంగోలు వేలాది ప్రజలు పాల్గొన్న జహింగ సభలో ప్రకటించారు.

దక్షిణ ఆహార మండలం ఏర్పాటుతో రైతులు పండించే ధాన్యానికి హెచ్చు ధర లభించే అవకాశం కలిగిందని. రైతుకూలీలకు నిత్యావసర వస్తువులను సరసమైన ధరలకు సరఫరా చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని ఆయన అన్నారు.

అవినీతి నిర్మూలనలో భాగంగా రాష్ట్రంలో అయిదువేల మంది ఉద్యోగులను తొలగించామని. అవసరమైతే అవినీతికి ఒడిగడే అధికారులను కూడా ప్రభుత్వం శిక్షించడానికి వెనుకాడదని ముఖ్యమంత్రి తెలియజేశారు.

పేదలకు కేటాయించిన భూములను స్వాధీనం చేసుకొన్నవారిని శిక్షించి తిరిగి పేదలకే స్వాధీనం చేయనలసిందని కలెక్టర్లకు ఉత్తర్వులు జారీచేశామని. అవసరమైతే భూమిసాగుకు. వారికి ఆర్థిక సహాయం చేయగలమని కూడా ముఖ్యమంత్రి అన్నారు.

తెలంగాణా-ఆంధ్ర వివక్షలు లేకుండా రాష్ట్రాన్ని అభివృద్ధిచేస్తున్నామని రవిశేశ్వరం ఆనకట్ట మరమ్మతు త్వరలో పూర్తి చేస్తామని, వంశధార సోమశిల. పోలవరం ప్రాజెక్టుల నిర్మాణాన్ని త్వరితంగా పూర్తిచేయగలమని ఆయన చెప్పారు.

శ్రీ రఘురామయ్య ప్రసంగం

కేంద్ర మంత్రి శ్రీ కె. రఘురామయ్య ప్రసంగిస్తూ. శ్రీమతి గాంధి నాయకత్వంలో దేశంలో ప్రజాస్వామ్యం వర్ధిలుతున్నదని. ప్రసంగంలో మరి దేశానికి విశేషమైన ఖ్యాతిని ఆమె తెచ్చిందని అన్నారు

కొందిమంది ప్రజాప్రతినిధులు శ్రీమతిగాంధిని విమర్శిస్తున్నారని కాని అంతకంటే దీటైతో ఆరాధకులను తొలగిస్తూ సమాజంలో క్రమశిక్షణను ప్రవేశపెట్టి అన్ని రంగాలలో అభివృద్ధిని పారిస్తున్నదని అన్నారు.

శ్రీ హనుమయ్య

రాష్ట్రరవాణా శాఖమంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య ప్రసంగిస్తూ, ముఖ్యమంత్రిఅధ్యక్షంలో రైతు కూలీలకు కొన్ని కోట్ల రూపాయల ఋణాలు యిచ్చే కార్యక్రమాలను అమలు జరుపుతున్నారని కృష్ణాగుంటూరు జిల్లాలకు శ్రీరాము రామయ్య శ్రీ వెంగళరావులు రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్నారని అన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన స్థానిక శాసన సభ్యులు శ్రీ కోన ప్రభాకరరావు మాట్లాడుతూ ప్రజా జీవితంలో అవినీతిని తొలగిస్తున్న వారుకువిగా ముఖ్యమంత్రిని పేర్కొంటూ గత రెండు సంవత్సరాల కాలంలో, రెండు దశాబ్దాల ప్రగతిని సాధించారని అన్నారు.

సమావేశంలో మంత్రి శ్రీ దువ్వూరి వెంకట్రావు రాష్ట్ర కాంగ్రెసుకమిటి ప్రధాన కార్యదర్శి, శ్రీ ప్రగడ కోటయ్య ఆంధ్ర బ్యాంకు రిజనల్ మేనేజర్ శ్రీ ఎం. గోపాల కృష్ణయ్య ప్రభృతులు పాల్గొన్నారు.

తదుపరి ముఖ్యమంత్రి వివిధ పథకాల ప్రజలకు వివిధ బ్యాంకులు యిచ్చిన 29 లక్షల రూపాయల ఋణాలను మునిసిపల్ ఉద్యోగులకు 50 వేల రూపాయల ఋణాలను పంచిపెట్టారు.



జాంబియాలోని రాజకీయ పాఠశాలను ప్రధాని ఇందిరా గాంధి సందర్శించినప్పుడు స్వాతంత్ర్యోద్యమానికి సంబంధించిన ఛాయా చిత్రప్రదర్శనను తిలకిస్తున్నప్పటి ఫోటో

గిరిజనాభివృద్ధి

(1వ పేజీ తరువాయి)

పంపిణీచేసిన అధికారుల అవినీతి. ఈ విషయంలో తాను ఎంతవరకు పాల్గొన గలిగినది తెలుసుకోవడమే పదపోత కార్యక్రమం ముఖ్యోద్దేశం.

గిరిజనుల అభివృద్ధికి దృఢ దీక్షతో పనిచేసే వారికి బహుమానాలను ఇచ్చే ఒక పథకాన్ని అమలుపరుస్తాం. గిరిజన సంక్షేమ పథకాలలో పనిచేసేవారికి ఏజెన్సీ అలవెన్సును చెల్లిస్తాం.

గిరిజన సంక్షేమ పథకాలతోపాటు, పనులను త్వరితంగా చేయించాలన్న దృష్టితో రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి సమీక్ష సంఘాలు నిర్ణీత వ్యవధిలో ఈ పథకాలను సమీక్షిస్తాయి.

జిలా స్థాయి సమీక్ష సంఘాలకు జిలా కలెక్టర్ నాయకత్వం వహిస్తారు. జిల్లాలోని ప్రతి పథకాన్ని ఈ కమిటి సమీక్షిస్తుంది. రాష్ట్ర స్థాయి సమీక్ష సంఘానికి ముఖ్యమంత్రి నాయకత్వం వహిస్తారు.

పునర్వ్యవస్థీకరణ

అటవీ ఉత్పత్తులను కొనుగోలుచేసి గిరిజనులకు అవసరమైన వస్తువులను విక్రయించే రాష్ట్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రణాళిక వలంపం వల్యుడు శ్రీ శివరామన్ విమర్శకు గురియింది. ప్రతి సంవత్సరం ఈ సంస్థకు వస్తున్న నష్టాలను ఆయన ప్రభుత్వం దృష్టికి తీస్తారు. మూడు. నాలుగేళ్ళ స్వల్ప కాలంలో ఈ సంస్థకు వచ్చిన నష్టం 40 లక్షల నుంచి 60 లక్షల రూపాయల దాకా పెరిగింది.

గిరిజన సంస్థకు వచ్చిన నష్టం దృష్ట్యా పనిచేసే కారణమయిన లోటుపాట్లనుగుర్తించాలనే ఉద్దేశ్యంతో ఈ సంస్థ కార్యక్రమాలను సమీక్షించవలసిందిగా సూచించారు. గిరిజనుల నుంచి అటవీక ఉత్పత్తులను కొనుగోలుచేసే విషయంలో కొన్ని అవకతవకలు జరిగినట్టు కూడా ప్రభుత్వం దృష్టిలోకి వచ్చింది.

గిరిజన సంస్థను పునర్వ్యవస్థీకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలో తగు చర్యలు గైకొనవున్నది.

ప్రకాశం జిల్లాలో దుర్భిక్ష పరిస్థితులు

సహాయక చర్యలకై ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్. అక్టోబరు 17— సకాలంలో వర్షాలు లేకపోవడం వల్ల ప్రకాశం జిల్లాలోని పంటనూతలపాడు. టంగుటూరు మర్రిపాడు చీమకుర్తి ప్రాంతాలలో తీవ్రమయిన దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయని శాసన సభ్యుడు శ్రీ ఆరెటికోటయ్య ముఖ్యమంత్రికి మొన్న సమర్పించిన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు.

ఇందువల్ల వ్యవసాయ కార్మికులకు సహాయ చర్యలు కల్పించాలని ముఖ్యమంత్రిని శ్రీ కోటయ్య అభ్యర్థించారు. చిన్నచిన్న చెరువులను లోతుగా త్రవ్వడం. రోడ్లను వేయడం. పన్నుకాడు రైతులకు కిస్తులపై రాయితీ సౌకర్యాన్ని కల్పించడం చౌకధరల దుకాణాలద్వారా బలహీన వర్గాలకు ఆహార ధాన్యాల సరఫరా చేయడం మొదలయిన కార్యక్రమాలను చేపట్టడం ద్వారా వ్యవసాయ కార్మికులకు తోడ్పడాలని శ్రీ కోటయ్య తన విజ్ఞాపన పత్రంలో కోరారు.

రాజ్యాంగ సవరణలపై సంశయ నివారణకై చర్చలు

ప్రతిపక్షాలకు శ్రీ స్వర్ణసింగ్ ఆహ్వానం

న్యూఢిల్లీ. అక్టోబర్ 16— రాజ్యాంగంలో చేయ తలపెట్టిన సవరణలపై చర్చలలో ఇంతవరకు పాల్గొనని కొన్ని ప్రతిపక్షాలను ముందుకు వచ్చి తమ సంశయాలను ప్రభుత్వంతో చర్చించవలసిందిగా శ్రీ స్వర్ణసింగ్ నేడు ఆహ్వానించారు.

రాజ్యాంగ సవరణలపై కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు శ్రీ స్వర్ణసింగ్. రెండురోజుల పాటు జరిగే సదస్సులో వేదికపైన మొదటి రోజు చర్చను ముగిస్తూ "ప్రతిపక్షాలవారు తాము వ్యక్తం చేస్తున్న సంశయాలపై మాతో చర్చలు జరిపితే వారికి సమాధానం చెప్పవచ్చునని" శ్రీ స్వర్ణ్ సింగ్ అన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారపత్రిక అయిన "సోవిట్ల్ ఇండియా" ఏర్పాటు చేసిన ఈ సదస్సును కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ధెబర్ ప్రారంభించారు

బొంబాయి హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ తార్కుండే ఈ సదస్సుకు అధ్యక్షత వహించారు.

మార్క్సిస్టు నాయకులు శ్రీ ఎ కె గోపాలన్. శ్రీ ఇ ఎమ్.ఎస్. నంబూద్రిపాద్, శ్రీ పి రామమూర్తి శ్రీఎరావెళియన్. డి. ఎమ్. కె. చౌదురి తుజ్‌సింగ్ (భారతీయ లోక్‌దళ్) శ్రీ అశోక్ మెహతా శ్రీ కాంతిభూషణ్ (సంస్థా కాంగ్రెస్) ఈ సదస్సులో పాల్గొంటున్న వారిలో వున్నారు.

మాజీ అటార్నీ జనరల్ శ్రీ సి. కె. దఫ్తారీ చర్చను ప్రారంభిస్తూ. ఇటువంటి బిల్లును ప్రవేశ పెట్టడానికి తగిన వాతావరణం నేడు దేశంలో లేదని అన్నారు.

శ్రీ వెంకట్రామరెడ్డి మృతికి శ్రీ ముసలయ్య సంతాపం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబరు 16— మొన్న గురువారంనాడు ఇక్కడ మృతి చెందిన రాష్ట్ర పశుసంరక్షణాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ఎస్. వెంకట్రామరెడ్డి మృతిపట్ల తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ రాష్ట్ర కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు శ్రీతాడేపల్లి ముసలయ్య నేడొక ప్రకటన చేశారు.

"శ్రీ వెంకట్రామరెడ్డి మరణవార్త విని నేను దిగ్భ్రాంతి చెందాను. ఆయనపనితీరు పరుడు. మంచి కార్యకర్త. బాహాపోటుతో ఆయన మరణంవల్ల ఏర్పడిన లోటు భర్తీ చేయలేనిది." అని శ్రీ ముసలయ్య తన ప్రకటనలో పేర్కొన్నారు.

ఇండోనేసియాలో కుట్ర ఆరోపణపై ముగ్గురి అరెస్టు

జకర్తా అక్టోబర్ 16— ప్రెసిడెంట్ సుహార్తోను కూలద్రోయడం లక్ష్యంగా జరిగిన కుట్రతో సంబంధం వున్నదన్న కారణంపై ఇద్దరు రిటైర్డు సైనికోద్యోగులను, మరొకరిని మధ్యజావాలో అరెస్టు చేసినట్టు సైనిక దళాల ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ ప్రకటించారు.

గోధుమవిక్రయానికి అనుమతిజారీకైలంచం తీసుకొన్నట్టు కరుణానిధిపై కేసు దాఖలు

మద్రాసు. అక్టోబరు 16— "పాహూవాలా గోడుమ కుంభకోణం" అని చెప్పే దానిలో తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి 4.5 లక్షల రూపాయలు లంచం తీసుకున్నారని సి. బి. ఐ. ప్రత్యేక పోలీసు కేసులు విచారిస్తున్న కోర్టులో దాఖలు చేసింది.

తమిళనాడుప్రభుత్వంకోరికపై సి బి.ఐ. విచారణ జరిపి, భారత శిక్షాస్మృతిలోని 161 సెక్షన్ క్రింద చార్జిషీట్ దాఖలు చేశారు.

ఈ కేసులో వ్యాపార సంస్థలకు ప్రాతిపదిక్యం వహించే శ్రీ మదన్‌లాల్ గుప్తా అప్రూవర్‌గా మారారు. పంజాబ్ నుంచి దిగుమతి చేసుకొన్న గోధుమలను ప్రభుత్వం తరఫున రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితులు కొరత పరిస్థితులు వున్నప్పుడు ఎక్కువ ధరలకు మార్కెట్‌లో అమ్ముడానికి రెండు వ్యాపార సంస్థలకు అనుకూలంగా ఉత్తర్వులు యివ్వడానికి ఆ సంస్థల నుంచి లంచం తీసుకొన్నట్టు కోర్టులో దాఖలు చేసిన చార్జ్ షీట్‌లో పేర్కొన్నారు.

అదే సౌకర్యాన్ని ఇతర వాణిజ్య సంస్థలకు అనుమతించలేదని ఆ చార్జిషీట్‌లో తెలియజేశారు.

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధిపై సి బి ఐ నిర్దిష్టమైన కేసు దాఖలు చేయడం యిదే మొదటి పర్యాయం.

"ప్రయాణీకులకు సౌకర్యాల కల్పనే ఆర్. టి. సి. లక్ష్యం"

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బాపట్ల. అక్టోబరు 16— స్వప్రయోజనాలకు లాభాలను వినియోగించే ప్రయివేటు బస్ ఆపరేటర్లకు, ప్రయాణీకులకు వసతి సౌకర్యాలను కల్పించే రోడ్డురవాణా సంస్థకు మధ్య ఎంతో తేడా వుందని, మోటారు వాహనాలపై విధించే పన్నుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రయాణికుల వసతి ఏర్పాటుకు 25 కోట్ల రూపాయలు ఏర్పాటు చేయడంలో ఈ తేడా కనిపిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేడిక్కడ ఆర్. టి. సి. బస్ స్టేషను భవనాలకు శంకుస్థాపన చేస్తూ చెప్పారు.

రైల్వేలలో వలె ఆర్. టి. సి లో కూడా సకల సదుపాయాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం రవాణా సంస్థ ప్రయత్నం చేస్తున్నాయని. రెండు మూడు సంవత్సరాలలో రాష్ట్రంలోని బస్సు రూట్లను పూర్తిగా జాతీయం చేయడం ప్రభుత్వ లక్ష్యమని శ్రీ వెంగళరావు అన్నారు.

రాష్ట్రరవాణా శాఖమంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య మాట్లాడుతూ చౌకగా రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయడం ఆర్. టి. సి. లక్ష్యమని ప్రతిరోజూ 20 లక్షల మందిని చేరవేసే కార్పొరేషన్‌కు కొన్ని రోజులలో రోజుకు 30 లక్షల రూపాయల వరకు ఆదాయం వస్తున్నదని అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన ఆర్. టి. సి. చైర్మన్ శ్రీ ఎర పింగ రావు ప్రసంగిస్తూ 20 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మిస్తున్న బాపట్ల బస్సు స్టేషను నిర్మాణం అయిదు, ఆరు నెలలో పూర్తి చేయగలమని హామీ యిచ్చారు

ఈ సంవత్సరం 22 కోట్ల రూపాయల ఖర్చుతో 11 వందల బస్సులు కొనుగోలు చేస్తున్నామని ఆయన చెప్పారు.

ఆర్.టి.సి జనరల్ మేనేజర్ శ్రీ ఆర్. ప్రభాకరరావు స్వాగతం చెబుతూ బస్సు స్టేషనులో హోటల్, షాపింగ్ సెంటర్, రిపైరింగ్ యూనిట్, బ్యాంకు కౌంటర్, పోస్టాఫీసు ఏర్పాటు చేయగలమన్నారు.

సమావేశంలో కేంద్ర మంత్రి శ్రీ కె. రఘురామయ్య, రాష్ట్రమంత్రులు శ్రీ దువ్వూరి వెంకట్రావు. జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్. కుప్పురావు పార్లమెంటు సభ్యుడు శ్రీ పి. ఏ. ప్రసాదరావు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఉన్నవ చెంచయ్య ప్రభృతులు పాల్గొన్నారు.

శ్రీ ఎం. పి. వి. అనంత వందన సమర్పణ చేశారు.

తదుపరి మంత్రులు వెంగళరావు నగర్, ముత్తాయ్‌పాలెంలోని ఇందిరా ల్యాండ్ కాలనీ జేబను పథకం ప్రదేశాన్ని పరిశీలించారు.

స్టూవర్టుపురంలో పోలీసుల అరెస్టు

పోలీసుల వత్తిడితో కాకుండా ఒక మార్పు తీసుకురావడం ద్వారా నేరస్తులలో మార్పుతీసుకు రావాలని. మారుతున్న కాలంలో స్టూవర్టుపురం సెటిల్‌మెంటు ప్రజలు. తమపిల్లలు సమాజంలో గౌరవ స్థానం పొందే విధంగా. ప్రభుత్వ సహాయాన్ని పొంది, కృషిచేయాలని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు స్టూవర్టుపురంలో జరిగిన సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

సభకు అధ్యక్షత వహించిన ప్రముఖ సంఘ సేవకులు లవణం ప్రసంగిస్తూ. ప్రభుత్వం ప్రజల సహకారంతో నేరస్తులలో మార్పు తెచ్చే కృషికి నాంది పలికిన దేశంలో మొదటి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావని ప్రశంసించారు.

తొలుత బేతపూడి మున్సిప్ శ్రీ సుబ్బారావు ముఖ్యఅతిథులకు స్వాగతంచెప్పారు.

సభలో కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్య. మంత్రులు శ్రీ దువ్వూరి వెంకట్రావు. శ్రీ చేబ్రోలు హనుమయ్య. కలెక్టర్ శ్రీ ఆర్. కుప్పురావు ప్రభృతులు పాల్గొన్నారు.

రొడీషియాపై జెనీవా సభ వాయిదా

ఉసాకా అక్టోబరు 16— రొడీషియా సమస్యపై జెనీవాలో జరగవలసిన్న మహాసభను ఈనెల 25 నుంచి మూడు రోజుల పాటు బ్రిటన్ వాయిదా వేసినట్టు జాతి యోధ్యమ నాయకుడు జోషువా ఎన్ కోమో నేడు ప్రకటించారు

ఈ మహాసభలో వాగ్దానే వివిధ ప్రతినిధివర్గాల మధ్య అనధికార సంప్రతింపులు ఈ నెల 25 నుంచి జరుగుతాయని, మహాసభ 28వ తేదీనుంచి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

శ్రీమతి గాంధికి జాంబియా బిరుదు

లూసాకా అక్టోబరు 17— ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి ఉప్పు జాంబియా అధ్యక్షుడు కెనెత్ డేవిడ్ కౌండా. "స్వాతంత్ర్య పోరాటంలో మహాత్రు మిత్రురాలు" అని అత్యున్నత బిరుదుతో సత్కరించారు

జాంబియా రాజధానికి 640 కిలోమీటర్ల దూరంలోవున్న లువాంగా జాతీయ పార్కుకు శ్రీమతి గాంధి వెళ్ళినప్పుడు ఉసాకాలో ఆ గౌరవ బిరుదు ప్రకటించడం జరిగింది ఆ గౌరవ బిరుదు ప్రదానం జరుగుతుందని ప్రధానికి ముందుగా తెలియదు.

వ్యవసాయ రంగంలో అభివృద్ధి లక్ష్యాన్ని మించే సూచనలు

న్యూఢిల్లీ. అక్టోబర్ 17—వ్యవసాయ రంగంలో ప్రస్తుతం కన్పిస్తున్న అభివృద్ధినే కొనసాగించివచ్చయితే అయిదవ ప్రణాళికా పత్రాలలో పేర్కొన్న అంచనాలకుమించి ఆహారధాన్యాల ఉత్పత్తి సాధ్యమవుతుంది.

ఎదికోట్ల 47 లక్షల టన్నుల ఆహార ధాన్యాల గరిష్టఉత్పత్తి సాధ్యమని అంచనా వేసింది.

1975-79 లో 11 కోట్ల 80 లక్షల టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తి అయినాయి ఇది అనుకోని పరిణామం.

ఒక్కసారి మాత్రమే (1970-71లో) దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి పది కోట్ల 80 లక్షల టన్నుల స్థాయికి చేరింది.

ఈ సంవత్సరం దేశంలో చాలాప్రాంతాలు అతివృష్టికి అనావృష్టికి గురైనా కూడా ఈ సంవత్సరం ఖరీఫ్‌పంట దిగుబడి ఎక్కువగానే వుంటుందని అంచనా.

ప్రొక్యూర్మెంట్ లక్ష్యంకూడా 44 లక్షల టన్నులని ప్రభుత్వం నిర్ణయం చేసింది.

వాతావరణంలో వ్యత్యాసాలకు, అవాతవకలకు అవకాశాలు కలవని చాలా వగైటు పరిస్థితుల ప్రాతిపదికన్ అయినప్పటికీ ప్రణాళిక ఉత్పత్తి లక్ష్యాలను నిర్ణయించారు.

1961-62 నుంచి 1972-73 ప్రాంతంలో మొత్తం పెన్నపు భూములలో వార్షికాభివృద్ధి రేటు 0.64 శాతం వుంది

ఇదే పద్ధతిగా 1961-62 నుంచి 1972-78 మధ్యకాలంలో ఆహారధాన్యాలు సాగు అయ్యే భూములలో పెరుగుదల రేటు 0.49 శాతం వుంది.

అయిదవ ప్రణాళికకు పెరుగుదల రేటు 0.6 శాతం వుండాలని నిర్ణయమైంది.

లెబనాన్‌లో ప్రశాంతి

బీరూట్ అక్టోబరు 17— లెబనాన్‌లో కడచిన 18 మాసాలుగా జరుగుతున్న అంతర్యుద్ధానికి స్వస్తిచెప్పడానికి సౌదీ అరేబియాలో అరబ్ నాయకులు సమావేశం జరుపుకోవడంతో ఒప్పు వర్తిత ప్రదేశాలలో పోరాటం నిలిచిపోయింది పోయిన మూడు రోజులలో అక్కడ భీషణసమరం జరిగింది. నిరాయుధ సేనలు ఇక్కడికి ఎదురుగా ఆరు కిలోమీటర్లలో వున్న దాడిచేసి అనే విశ్రాంతి ఎట్టకేలకు ఏర్పరుచుకొన్నాయి

థాయ్‌లెండ్‌లో వందలాదిగా కమ్యూనిస్టుల అరెస్టు

బాంకాక్, అక్టోబర్ 16-థాయ్‌లెండ్‌లో దేశవ్యాప్తంగా కమ్యూనిస్టులనే అనుమానంపై వందలాది మందిని పోలీసులు, సైనికులు అరెస్టుచేశారు.

కమ్యూనిస్టులని లేక కమ్యూనిస్టు అభిమానులనే ఆరోపణపై అరెస్టు చేసిన వారిలో ఉపాధ్యాయులు విద్యార్థులు జర్నలిస్టులు కూడా వున్నారు.

సైనికాధికారిమందలి ఆదేశంపై ఈ అరెస్టులు జరుగుతున్నట్టు ప్రధాని సేనాని ప్రకటించారు.

దేశ భద్రతకు ముప్పు కలిగిన వస్తువనే కారణంగా అరెస్టులకు ఈ ఉత్తర్వు పిలుపిస్తున్నది

అరెస్టులసంఖ్య ప్రధాన సేనాని తెలుపలేదు. చాలా పెద్ద సంఖ్యలో అరెస్టులు జరిగినట్టు అభిజ్ఞ వర్గాలవారు పేర్కొంటున్నారు.

సైనిక తిరుగుబాటుకు దారితీసిన సంఘటనలు జరిగిన తదుపరి బ్యాంకాక్‌లోనే 500 మంది విద్యార్థులను అరెస్టు చేశారు.

సెలవు ప్రయాణాలకు రైల్వే కన్సెషన్లకై దొంగ రసీదులు

సికిందరాబాదులో ముగ్గురు ఉద్యోగుల సస్పెన్షన్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్. అక్టోబరు 17— దక్షిణ మధ్యరైల్వే సిగ్నల్ విభాగం అధికారులు సెలవుకాలపు రైలు ప్రయాణాల కన్సెషన్లు పొందడానికిఉపయోగించేలిఖితపూర్వకమైన దొంగ రసీదులను చలామణిచేసే ఒకముఠా వున్నట్టు కనుగొన్నారు.

రక్షణ శాఖకు చెందిన స్థానిక గారిసన్ ఇంజనీరు కార్యాలయంలోని కొందరు ఉద్యోగులు రైల్వే బుకింగ్ ఆఫీసులోని కొందరు ఉద్యోగుల నుంచి ఈ రసీదులను పొందన్న తెలుస్తున్నది.

ఈ వలయంలో ఇంతవరకు సుమారు 20 వెలరూపాయలు విలువచేసే 60 కేసులు వున్నట్టు రైల్వే సిగ్నల్ విభాగం అధికారుల ఎత్తి తెలుస్తున్నది.

ఈ కేసుల సందర్భంగా సికిందరాబాదు స్టేషన్‌లో ముగ్గురు బుకింగ్ గుమాస్తాలను సస్పెండ్ చేశారు. వీటిని గురించి దర్యాప్తు జరుగుతున్నది

ఇరానీ క్రికెట్ ట్రోఫీ బొంబాయి వైపు

న్యూఢిల్లీ. అక్టోబరు 17— ఇక్కడి కోటా మైదానంలో జరుగుతున్న ఇరానీ ట్రోఫీ క్రికెట్ పోటీలో నేడు బొంబాయి జట్టు రెస్ట్ ఆఫ్ ఇండియా జట్టును ఏడు వికెట్ల తేడాతో ఓడించి చాంపియన్‌షిప్ వైపు పయనం చేసుకుంది

స్కోర్లు: రెస్ట్ ఆఫ్ ఇండియా—177, 188. బొంబాయి—327. 30.

శ్రీ చవాన్ న్యూఢిల్లీ పునరాగమనం

న్యూఢిల్లీ అక్టోబరు 17— విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ వై. బి. చవాన్ జనవరి అనెంట్లో సమావేశంలో పాల్గొన్న తరువాత నేడు తిరిగి రాజధానికి వచ్చారు.

ఆయన బ్రిటన్ కూడా సందర్శించి బ్రిటిష్ నాయకులతో చర్చలు జరిపారు

జింబాబ్వే, నమీబియాలలో ఐక్యసంఘటనలు: శ్రీమతి గాంధి సూచన

లుసాకా అక్టోబరు 16— సంపూర్ణ స్వాతంత్ర్యానికి పరివర్తనం వీలైనంత త్వరితంగా. సాధ్యమైనంత త్వరితంగా సాగేందుకై జింబాబ్వే. నమీబియాలలో రెండు దేశాలలోను, రాజకీయ నాయకులు వారిలు. రణరంగంలో పోరాడుతున్న యోధులు ఐక్యసంఘటన నేర్పరచు కోగలరనే ఆశాభావాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ వ్యక్తం చేశారు.

తన గౌరవార్థం ప్రెసిడెంట్ కెన్నెత్ కౌండా ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తున్న ఆ రెండు దేశాలలోని వైర్య.సాహసోపేతమైన పోరాటం మానవ చరిత్రలో ప్రవేశిస్తున్నదని గత దశాబ్ద కాలంలో ఈ రెండు జాతుల ప్రజలు ఆత్మవిశ్వాసం కల అప్రతిహత యోధులని దుజువు పరచుకొన్నారని శ్రీమతి గాంధి అన్నారు.

ఈ విమోచన పోరాటంలో అగ్రశ్రేణిలోవున్న దేశంగా జాంబియా ప్రజలు పరంగా అర్థికంగా తీవ్రపస్థాలకు గురికావలసి వచ్చిందని ప్రధాని అన్నారు. ఇంతకాలంగా జాతి దురహంకార తత్వానికి మద్దతు చేస్తూ ఇప్పుడు ఆఫ్రికా దక్షిణ ప్రాంత దేశాలలో అధిక సంఖ్యాకులు వారి వారసులనే ప్రజాస్వామ్య పూర్వాధికి తమ మద్దతు ప్రకటిస్తున్నవారికి రానున్న రోజులు ఎరీక్ సమయమని ప్రధాని అన్నారు.

గతంలో తమ ఆఫ్రికా పర్యటనల గురించి ప్రస్తావిస్తూ "మన తరంలో అసంఖ్యాకులు మిగిలిపోయిన విషయం గురించి ఆఫ్రికా హృదయ స్పందనగురించి" ఆమె పేర్కొన్నారు.

"నేడు హృదయ స్పందనలు భేరిధ్వనులుగా మార్మోగుతున్నాయి. అవి దూరపు మైదు గర్జనలు కావు. వేదారణ భేరి మీ ముంగిటనే మ్రోగుతున్నది."

"యావత్ప్రపంచం ఆరణ మోపను ఆలకిస్తున్నది. స్వాతంత్ర్యం కోసం పోరాడిన దానివల్ల శ్రద్ధా సక్తులకల ప్రజలందరూ జింబాబ్వే నమీబియా దక్షిణాఫ్రికా ప్రజల పక్షాన వున్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన ఆ విప్లవంలో నూతనాధ్యాయం విరచితమౌతున్నది." అని ప్రధాని అన్నారు.

'పరిమిత కుటుంబానికి ప్రజలను ప్రోత్సహించాలి'

వాకాడులో శ్రీ సచ్చిదానందమూర్తి సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు. అక్టోబరు 17— కుటుంబ నియంత్రణను జాతీయ విధానంగా కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని దేశంలోని దారిద్ర్య సమస్యలకు అది ఒక ఆయుధం వంటదని రాష్ట్ర మంత్రి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ కె.సచ్చిదానందమూర్తి వివరించారు. నెల్లూరు జిల్లా వాకాడులో పెద్ద పెనెకమీ శిబిరానికి మొన్న ప్రారంభోత్సవంచేస్తూ; కుటుంబ నియంత్రణ కార్యక్రమం ద్వారా సంపాదించిన అనుభవాన్ని ఉపయోగించుకొని. పరిమిత కుటుంబానికి ప్రజలను ప్రోత్సహించాలని ఆయన సూచించారు

వాకాడు విద్యా భవనాల సముదాయం స్థాపకులు సమ్మిశ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి సభకు అధ్యక్షత వహించారు

వాకాడు యూత్‌క్లబ్. హరిజన విద్యార్థి ఉపకార సంఘం ఎన్. ఎస్. ఎస్ విద్యా సంస్థలలో రోటరీక్లబ్. గూడూరు తాలూకా యువజన కాంగ్రెసు కమిటి. కోట యూత్ క్లబుల సహకారంతో ఈ పెనెకమీశిబిరం నిర్వహించడం జరుగుతుంది

ఈ సందర్భంగా రాష్ట్ర యూత్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ కుమారి వాసిరెడ్డి సీతాదేవి మాట్లాడుతూ 1977 సంవత్సరంలో రాష్ట్రంలో ఎక్కడా జననాలు వుండకూడదు చూడడానికి యూత్ సర్వీసెస్ శాఖ నిర్ణయించింది. ఈ కార్యక్రమం అమలుకు యువజనులు కొన్ని గ్రామాలను దత్తత తీసుకోవాలని సలహా ఇచ్చారు. దుర్బల వర్గాల అభివృద్ధి కోసం కృషిచేసిన ఎద్మశ్రీ బాలకృష్ణారెడ్డినికుమారి సీతాదేవి అభినందించారు

పార్లమెంటుసభ్యులు శ్రీ ఎన్. జర్నార్దన రెడ్డి. జిల్లా వైద్య శాఖాధికారి డాక్టరు మహమ్మద్ ఖాజా మొహిదీన్. శ్రీ వరదాచారి ప్రసంగించారు.

తొలుత వాకాడు యూత్‌క్లబ్ కార్యదర్శి శ్రీ కె కోటయ్య స్వాగతం పలికారు.

కోట యూత్‌క్లబ్ అధ్యక్షులు శ్రీ ఎస్. వి. శంకర్ వందన సమర్పణ చేశారు.

శ్రీ ఎ. ఎద్మనాథరావు అనే వెనుకబడిన తరగతులకు చెందిన యువకునికి కుమారి ఎ. విజయకుమారి అనే గిరిజన యువతికి పద్మశ్రీ బాలకృష్ణారెడ్డి కులాంతర వివాహం జరిపించారు.

శస్త్ర చికిత్సలు చేయించుకున్నవారికి విద్యావంతుడు రోటరీక్లబ్ విరాళమిచ్చిన చీరెలను దోవతులను ప్రొఫెసర్ కె. సచ్చిదానందమూర్తి పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 122 వెనెక్టమీ. అయిదు ట్యూబెక్టమీ శస్త్రచికిత్సలు జరిగాయి.

డాక్టరు రమణయ్య నాయకత్వంవున్న డాక్టర్ల బృందం శస్త్రచికిత్సలను చేసింది.

కుటుంబ నియంత్రణపై ఒక చిత్రకళ కార్యక్రమాన్ని సహకార శాఖ ఏర్పాటు చేసింది

సోవియెట్ నృత్య ప్రదర్శకుల బృందం నగరానికి రాక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

ఆఫీసు ఆఫ్ ది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
విజయవాడ, తేదీ 5-10-1976

చిట్ టెండరు నోటీసు

